18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 25 అక్టోబర్ 2024 | పేజీలు 11

రహదారుల నిర్మాణాన్ని
# అడ్డుకుంటే చర్యలు
## కలెక్టర్ టిఎస్.చేతన్ హెచ్చరిక



**పుట్టపర్తి మేజర్ న్యూస్**

శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే, రైల్వే పనులను ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలుతప్పవని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్, రైల్వే లైన్ పనుల పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. నిర్మాణపు పనులు, భూ నష్టపరి హారంనకు సంబంధించి నేషనల్ హైవే ,రైల్వే శాఖ అధికారులకు సహకారాలు అందించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబర్ 31 లోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సోమందేపల్లి రైల్వే లైన్ నిర్మాణపు పనులకు సంబంధించి మలుగూరు, పాలసముద్రం రైతులకు చెల్లించవలసిన నష్టపర హారపు పనులు పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను త్వరలో పూర్తి చేయాలన్నారు. 342-2 ప్యాకేజీకి సంబంధించి గోరంట్ల మండలం బుదిలి గ్రామంలో పాఠశాల

మిగతా 02 ▸▸



కాలువలు ఆక్రమణకు
గుర్రైతే నీళ్లు ఎలా వస్తాయి.?

- నిత్యం అధికారులు తిరుగుతున్నా పట్టించుకోని వైనం
- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ధ్వజం

కాలువ గట్టును ఆక్రమిస్తుంటే
# అధికారులు చోద్యం చూస్తున్నారా?

"జిల్లాలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఉన్న కాలువ గట్టును ఆక్రమిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయా నియోజకవర్గాలకు నీరు కావాలంటే కాలువలలో ఉన్న అనేక చెత్తాచెదారం, కనీసం కంప చెట్టును కూడా తొలగించలేని పరిస్థితిలో అధికార యంత్రాంగంతో పాటు ప్రభుత్వ పెద్దలు ఉండడంతో చివరన ఉన్న నియోజకవర్గాలకు నీరు ఎలా చేరుతాయని ప్రశ్నించారు.

04

విద్యార్థులకు ఆపార్‌తో
# వచ్చిన ఆధార్ కష్టాలు
మా మొర ఆలకించండి కలెక్టర్ సారూ..




బుక్కపట్నం మేజర్ న్యూస్ : నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపె డుతోంది. విద్యార్థులకు ఓ ప్రత్యేక గుర్తింపు కార్డును తెచ్చేం దుకు తాజాగా నిర్ణయించింది అందరికీ ఆధార్ తరహాలో ఓ కార్డు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది దాని పేరే అపార్(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ) ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు విద్యాలయాల వారీగా వివరాలను వేరువేరుగా నమోదు చేసే ప్రక్రియ ప్రస్తుతం అమల్లో ఉంది దీనికి బదులుగా వన్ నేషన్- వన్ స్టూడెంట్ లక్ష్యంతో అన్ని రకాల విద్యాసంస్థలను కేజీ నుండి పీజీ వరకు ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డును జారీ చేయడమే నూతన విధానం 12 సంఖ్యలతో మంజూరు చేయనున్న ఆపార్ ఐడితో విద్యార్థుల సమగ్ర వివరాలను పొందుపరచాల్సి ఉంటుంది ఆన్లైన్లో పూర్తి వివరాలు నమోదుకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ అన్ని జిల్లాల అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే సత్యసాయి జిల్లాలో

మిగతా 03 ▸▸

సకాలంలో స్పందించి
# భారీ నష్టాన్ని అరికట్టాం

- ప్రజలు, అధికారులు, మీడియా భాగస్వామ్యంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాం
- ఇళ్ల నష్టానికి సంబంధించి ఈనెల 26న నష్టపరిహారం అందిస్తాం.. నేరుగా బాధితుల ఖాతాల్లోకి జమ చేస్తాం.
- పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:**

జిల్లాలో అనుకోకుండా వచ్చిన వరదలతో ప్రాణం నష్టాన్ని నివారించామని, సకాలంలో స్పందించి భారీ నష్టం జరగకుండా అరికట్టామని జిల్లా

02



విధిలేక..
# దిగొచ్చినట్లేనా..?

కొత్త పాలసీతో బార్ ధరలకు కళ్లెం!!

- క్వార్టర్‌కు 10నుంచి 20 రూపాయలు తగ్గింపు
- షాపుల సమయంలో మార్పులు కేటాయించడమే కారణం
- కస్టమర్లను ఆకర్షించడానికి కొత్త ప్రయోగాలు



**ధర్మవరం మేజర్ న్యూస్:**

నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన కొద్దిరోజుల వ్యవధిలోని ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఉన్న బార్లలో తగ్గింపు ధరలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు బయట మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధర కంటే అదనంగా క్వార్టర్‌కు 40 నుంచి 50 రూపాయల వరకు వారు యజమానులు వసూలు చేసేవారు. కానీ కొత్త మద్యం విధానం అమలులోకి రావడంతో ఆ వెంటనే ప్రైవేటు పద్ధతులు దుకాణాలు తెలియడం చకచగా జరిగిపోయాయి. బయట దుకాణాలు కంటే క్వార్టర్ ధర పెంచి వసూలు చేసుకునేందుకు అనువుగా అప్పటి సర్కార్ బార్ యజమానులకు అనుమతించింది. దీంతో ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ఒక రేటు బారులలో ఇంకో రేటు ఎడాపెడా వసూలు చేసే పరిస్థితి ఉండేది. ఆఖరుకు బీరు ధరల్లో కూడా చుక్కలు చూపించారు. బయట దుకాణాల్లో వీరు ధర 220 రూపా యలు పలుకుతుం డగా అదే బారులలో రూ.270 నుంచి 290 రూపాయల వరకు వసూలు చేసే పరిస్థితి ఉండేది. ఆఖరుకు ప్రీమియం బ్రాండ్ల ధరలని ఇలాగే పెంచేసి మరి సొమ్ము చేసుకున్నారు. ఈ పరిస్థితి అంతా సంవత్సరాల తరబడి కొనసాగి మద్యం ప్రియుల జేబులు ఖాళీ అయ్యే పరిస్థితికి కారకులయ్యారు.కానీ 10 రోజుల క్రితం కొత్త దుకాణాలు అమలులోకి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. వీటిలోనూ మద్యం ధరలు

మిగతా 2లో

## రహదారుల నిర్మాణాన్ని అడ్డుకుంటే చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

భవనం కొద్దిగా రహదారి నిర్మాణం కొరకు పోతున్న కారణంగా దీనిపై ఎన్ హెచ్ అధికారులు,తహసిల్దార్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ రహదారి నిర్మాణం విషయంలో ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామంలో ఉన్న సమస్య విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్డీవో, నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే 716 ప్యాకేజి బి. కొత్తపల్లి గోరంట్లకు సంబంధించి రెడ్డివారిపల్లి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే 342-1కు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని మంగళ మడకలో స్మశాన వాటిక సమస్య ఉన్న కారణంగా ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్డీవో, తహసిల్దారులకు ఆదేశించారు.

## వేదవతి, హగిరి నదీ పరీవాహక ప్రజలు

### అప్రమత్తంగా ఉండాలి - తహశీల్దార్ ఫణి కుమార్



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలోని మాల్యం దగ్గర గల వేదవతి హగిరి ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని నది వద్దకు ప్రజలు ఎవరు వెళ్లరాదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఫణికుమార్ కనేకల్ మాల్యం తదితర గ్రామాల ప్రజలకు సూచించారు. రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలంలోని భైరవాణి తిప్ప ప్రాజెక్టులోకి కర్ణాటక నుండి నీరు భారీగా వచ్చి చేరుతుండడంతో గురువారం మూడు గేటులను వేదవతి హగిరి నదికి వదిలారు దీనివలన నీరు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది, కాబట్టి మాల్యం కనేకల్లు రహదారి వేదవతి హగిరి మీదుగా ఉండేది ఈ రోడ్డును కి ఇరువైపులా ముళ్ళకంపలను వేసి రోడ్డును పూర్తిగా తహశీల్దార్ మూసి వేయించారు. ప్రజలు ఎవరు ఈ రోడ్డు నందు రాకపోకలు నడపరాదని కొద్దిగా లేట్ అయినా సరే చెరువు కట్ట రోడ్డుపైనే వెళ్లాలని ప్రజలకు సూచించారు. అలాగే ఆగిరి పరివార్క గ్రామాల్లో వీఆర్ఏల ద్వారా దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయించారు. ఏదైనా క్లిష్టమైన సమస్య ఏర్పడినప్పుడు గ్రామాల్లోని వీఆర్ఏలు గాని వీఆర్వో కి గాని తహశీల్దార్ గాని సమాచారాన్ని అందించాలని ఆయన తెలిపారు.

## సోషల్ మీడియా వేదికగా యువజన సమస్యలపై ఉద్యమించాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా వర్క్‌ప్రారంభ సభలో మాజీ నాయకులు డి.జగదీశ్, జాఫర్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : సోషల్ మీడియా వేదికగా యువజన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిం చాలని ఏఐవైఎఫ్ మాజీ నాయకులు డి. జగదీష్, జాఫర్‌లు పిలుపు నిచ్చారు. యువతే లక్ష్యం గా ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్, ట్విట్టర్ లో జరుగు తున్న బూతు పురాణాలు, ఆన్లైన్ మోసాలను నియంత్రించాలనీ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు కోరారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర 22 మహాసభలు జయప్రదం కొరకు గురువారం స్థానిక గుంతకల్ బిటి పకీరప్ప భవన్ రెండు రోజులపాటు జరుగునున్న సోషల్ మీడియా వర్క్షాప్ గుంతకల్లులో ప్రారంభించారు. వర్క్ షాప్ ప్రారంభ సూచికంగా పతాకాన్ని మాజీ కార్యదర్శి జాఫర్ ఆవిష్కరించగా, మాజీ నాయకులు జగదీష్ వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా యువజన సమస్యలను గుర్తించి పోరాటం చేయాలనీ, విచ్చల విడిగా బరితేగిస్తున్న నిలువారించాలని సోషల్ నెట్వర్కింగ్ ప్రాముఖ్యత పెరిగిన నేపథ్యంలో సమస్యలు గుర్తించి ఉద్యమించాలని పాలక పక్షాలుఇచ్చిన హామీల గురించీ, సోషల్ మీడియా వేదికగా యువతను సమీకరించి పోరాడాలని అన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు లు మాట్లాడుతూ సోషల్ మీడియాలో అన్ లైన్ మోసాలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ రాష్ట్ర అఫీస్ బేరెర్స్ జి. నాగ రాముడు, కత్తి రవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్, సంతోష్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి గోవింద్, గుంతకల్ నియోజకవర్గం సెక్రటరీ ఎం వీరభద్ర స్వామి, సిపిఐ టౌన్ సెక్రటరీ టౌన్ జాయింట్ సెక్రెటరీ గౌస్ ఏఐవైఎఫ్ జిల్లా జాన్ సెక్రెటరీ కే వంశీకృష్ణ, ప్రజానాట్యమండలి ప్రసాద్, పుల్లయ్య, ఐఎస్ఎఫ్ నియోజకవర్గం వెంకట్ నాయక్ పాల్గోన్నారు.

## విధిలేక.. దిగొచ్చినట్లేనా..?

▸▸ మొదటి పేజీ తరువాయి

యధావిధిగా పాత తరహాలోనే కొనసాగాయి. అందుకు కారణాలు పాత మద్యం ఇంకా మిగిలిపోయి ఉండడం వల్ల వాటినే కొనసాగించే పరిస్థితి వస్తోందని అధికార వర్గాలు పేర్కొంటున్నా రు . త్వరలోనే కొత్త బ్రాండ్లతో పాటు కొత్త ధరలు అమలులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

### బార్ ధరల తగ్గింపునకు సమయపాలనే కారణం..

కొత్త మద్యం పాలసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్ప డంతో మద్యం దుకాణాల్లో సమయపాలన కూడా నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం సడలించింది. గతంలో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు దుకాణాలు నడిచేవి. కొత్త మద్యం పాలసీ ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అంటే రోజుకు 12 గంటల పాటు మద్యం విక్రయాలకు అనుమతించింది. దీంతో బార్ల యజమానులు దిగొచ్చి ధరలు తగ్గించడానికి సుముఖత చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### బార్ల వైపు ఆకర్షించడానికి ఎత్తులు..

మందుబాబులు బార్ల వైపు ఆకర్షించడానికి మద్యం ధరలు కొంతలో కొంత తగ్గిస్తున్నట్లు తెలుస్తోంది. క్వార్టర్ ఒక్కంటికి ఇంతకుముందు వసూలు చేస్తున్నట్లుగా కాకుండా రూ.260 లోపు ధర ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. క్వార్టర్ కు కనీసం రూ.10 నుంచి రూ.20 తగ్గించారు. ఇన్నాళ్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరించిన బార్ ల యజమానులు కొత్త పాలసీ ఎఫెక్ట్ తో దిగిరాక తప్పడం లేదు. గత 5 ఏళ్లలో ఎడా పెడా దండుకున్న బార్ లు మద్యం ప్రియుల జేబులకు చిల్లులు చేశారు. కొత్త దుకాణాల్లో ధరలు మరి కాస్తా తగ్గిస్తే మరీ బెటర్ అంటూ మద్యం ప్రియులు కామెడీలు చేస్తూ ఆనంద పడిపోతున్నారు.

## సకాలంలో స్పందించి భారీ నష్టాన్ని అరికట్టాం

▸▸ మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం ఆకస్మిక వరదలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పైనున్న పరివాహక ప్రాంతాల్లో, కొద్ది రోజులుగా కర్ణాటకలో భారీ వర్షాలు రావడం, శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా ఈనెల 16, 17 వ తేదీలలో భారీ వర్షం రావడంతో మొత్తం పైన ఉన్న ప్రాంతాలు పూర్తిగా సంతృప్త స్థాయిలో నిండి ఉండడంతో, అనుకోకుండా మూడు గంటల్లో అంచనా వేయలేని వర్షపాతం కురవడం వల్ల, పైన ఉన్న పావగడ, కనగానపల్లి, రాప్తాడు నుంచి పండమేరు వంక ద్వారా అనంతసాగరం మరియు బుక్కరాయసముద్రం చెరువుకు వరద నీరు చేరుకుందన్నారు. కనగానపల్లిలో 15 సెంటీమీటర్ల వర్షం కురవడంతో ఆ నీరు కిందికి వచ్చిందని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ తెల్లవారుజామున 3 నుంచి 3:30 గంటల మధ్య నగర శివారు ప్రాంతాలకు చేరుకోగా, స్థానికులు ఫోన్ చేయడంతో వెంటనే అప్రమత్తమై వరద నీటిలో చిక్కుకున్న 110 కుటుంబాలను రెవెన్యూ అధికారులు, పోలీసులు కాపాడడం జరిగిందన్నారు. మరొక కుటుంబం మిద్దెపైకి చేరుకోవడంతో వారిని అనంతపురం ఫైర్ స్టేషన్ నుంచి ల్యాడర్ తెప్పించి కాపాడే ప్రక్రియ ఉదయం 7 గంటలకు సంపూర్ణమైందన్నారు. మరో నాలుగు కాలనీలు, రామకృష్ణ కాలనీ చుట్టుపక్కల 2 కాలనీలు, ఒక ఒక స్కూలులోకి నీరు చేరగా, మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 375 మంది వరద బాధితులను అక్కడికి తరలించి వారికి భోజన సదుపాయం కల్పించామన్నారు. వరద బాధితులకు మొత్తం 1,995 ఆహార పొట్లాలు, 560 బిస్కెట్ ప్యాకెట్లను, 5,535 వాటర్ ప్యాకెట్లను, 620 మందికి పాలను అందించడం జరిగిందన్నారు. అలాగే 361 మందికి పైగా వరద బాధితులకు ఒక్కో కుటుంబానికి బియ్యం, కంది బేడలు, పామోలిన్, ఉల్లిగడ్డలు, బంగాళా దుంపలు అందివ్వడం జరిగిందని తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో 456.92 హెక్టార్లలో వ్యవసాయ పంటలు నష్టమై రూ.2.66 కోటి రూపాయలు, ఉద్యాన పంటలకు సంబంధించి 68.20 హెక్టార్లలో రూ.73.19 లక్షలు, నాలుగు లక్షల విలువగల 40 కచ్చా ఇళ్లు నష్టం కాగా, 2 పశువులు, 10 లక్షల రూపాయల విలువగల 100 మేకలు నష్టపోగా, వాటికి సంబంధించి ప్రాథమిక అంచనా వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర సరకులను బుధవారంతో మొదలుపెట్టి గురువారం నాటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈనెల 26వ తేదీన నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. వరద బాధితుల ఆధార్ లింక్ కలిగిన బ్యాంక్ అకౌంట్లకు నేరుగా పరిహారం జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఎదుర్కొనేందుకు తమ అధికార యంత్రం సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో అనంతపురం ఆర్డీఓ వసంతబాబు, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్కూల్లో ఇంటర్నేషనల్ ఫుడ్ డే సెలబ్రేషన్స్




కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో శ్రీ సంగమేశ్వర పాఠశాల నందు గురువారం ఇంటర్నేషనల్ ఫుడ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల వంటలను తయారు చేసి వాటిపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ లోకనాథ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఫాస్ట్ ఫుడ్ ను జొమోటో, స్విగ్గి లో ఆర్డర్ చేసుకొని తినడానికి అలవాటు పడ్డారని, బయట తెచ్చుకునే ఆహార పదార్థాలలో టేస్టింగ్ సాల్ట్, బేకింగ్ సోడా రుచికోసం వాడుతున్నారని, దీనివలన మనుషుల యొక్క ఎముకలకు బోన్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఆర్గానిక్ ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఇంట్లో చేసుకొని తినడం వల్ల, మనిషి అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లోకనాథ్, డైరెక్టర్స్ హేమంత్, భాస్కర్, ఉష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కంప చెట్లు తొలగింపు

### విద్యార్థుల బస్సు సౌకర్యం కోసం సొంత నిధులతో జంగిల్ క్లియరెన్స్



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం ఆదిగానపల్లి కొత్తపల్లి కి పోయే రహదారి ఇరువైపులా ముళ్ళ కంప చెట్లు పెరిగి రోడ్డు కనపడకుండా పోయింది. ఈ గ్రామాలకు ఆటో రావాలన్నా ఇబ్బందిగా తయారైంది. ఈ రహదారి విద్యార్థులు చదువు కోసం కనేకల్లు రాయదుర్గం పోవాలంటే దారి ఇబ్బంది వలన విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతూ ఉండేవారు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఆదిగానపల్లి సర్పంచ్ రుద్రముని బీజేవైఎం మండలాధ్యక్షుడు తిప్పారెడ్డి బిజెపి మాజీ అధ్యక్షులు కే తిప్పేస్వామి ఆధ్వర్యంలో సొంత నిధులతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళకంపలను తొలగించారు. అనంతపురం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు రచ్చ మర్రి ఆదిగానపల్లి కొత్తపల్లి మీదుగా కనేకల్లు కు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు. స్పందించిన ఆర్ఎం రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ళకంపలను తొలగించి గుంతలకు మట్టితోలే విధంగా సర్పంచ్ చర్యలు తీసుకోవాలని సూచించారు నవంబర్ 10వ తేదీ నుండి మీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తానని ఆర్ఎం హామీ ఇచ్చారు. ఆ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం ఆదిగానపల్లి కొత్తపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళకంప చెట్లను జెసిపి సహాయముతో తొలగించారు. దీనికి ఆ గ్రామస్తులు విద్యార్థులు ఎన్డీఏ కుటుంబ నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ రుద్రమని, బీజేవైఎం మండల అధ్యక్షులు తిప్పారెడ్డి, ఏపీ మాజీ అధ్యక్షులు కే తిప్పేస్వామి, టిడిపి నాయకులు నాగరాజు, నాగార్జున, రామాంజనేయులు, ఆంజనేయులు, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తాం



లేపాక్షి , మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి తెలియచేశారు. తదనంతరం 16 వేల 116 రూపాయలను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు జయ చంద్ర రెడ్డి 5 వేల16 రూపాయలను విరాళాన్ని ప్రకటించారు. పాత్రికేయులు నాయకులను శాలువాలతో సత్కరించి మొమెంటో అందజేశారు.

## ఎనుములపల్లి చెరువులో మాజీ మంత్రి 'పల్లె' గంగపూజ



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి చెరువు నిండి మరవ పారుతుండగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గంగపూజ నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లోని చెరువులకు భారీగా వర్షపు నీరు చేరి నీటితో చెరువులు కలకలాడుతున్నాయని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవడంతో సాగునీరు,త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాల్లో గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బోసిపోయిన నింబగల్ సచివాలయం...
# సిబ్బంది గైర్హాజరు
### అధికారుల కనీస పర్యవేక్షణ కరువు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నింబగల్ గ్రామ సచివాలయం సగం మంది సిబ్బంది గైర్హాజరు కావడంతో గురువారం బోసిపోయి కనిపించింది. మాసంలో దాదాపు సగం రోజులకు పైగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సచివాలయ సిబ్బంది విధుల్లో ఉన్నట్టా, లేనట్టా అన్న చందంగా వారి హాజరు పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. గ్రామస్థాయిలో అందుబాటులో ఉంటూ పలు రకాల సేవలు అందించాలనే గొప్ప ఆశయంతో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి 12 మంది దాకా సచివాలయ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టింది. సిబ్బంది రోజువారి హాజరు వివరాల నమోదు పర్యవేక్షణ పై సంబంధిత పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహించాలి. ఆన్లైన్ హాజరు, రిజిస్టర్ లో సంతకం, సెలవు వివరాలు రిజిస్టర్లో నమోదు కావాలన్నది ప్రభుత్వ నిబంధన. అయితే నింబగల్లు గ్రామ సచివాలయ సిబ్బంది నిబంధనలు గాలికి వదిలి విధులకు డుమ్మా కొడుతున్నారన్న విమర్శలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది విధుల్లో ఉన్నారా, లేరా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం రిజిస్టర్ హాజరు నమోదు, సెలవు వివరాలు పట్ల కనీస చర్యలు పాటించకపోవడం గమనార్వం. విధులకు హాజరైన సిబ్బంది తమ పనుల నిమిత్తం క్షేత్రస్థాయికి వెళితే మూమెంట్ బుక్ లో వివరాలు నమోదు చెయ్యాలి. అయితే ఇక్కడి సచివాలయంలో మూమెంట్ పుస్తకం మడత పెట్టి పక్కన పెట్టేశారు. నిన్నటి రోజు ( గురువారం ) కేవలం డిజిటల్ సహాయకులు, గ్రామ సర్వేయర్ మాత్రమే విధుల్లో ఉన్నారు. సచివాలయానికి కీలకమైన పంచాయితీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, మహిళా పోలీస్, వెల్ఫేర్ సహాయకుల హాజరు కాలేదు. సచివాలయంలో హాజరు నామ మాత్రమే అన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జేఎల్ఎం, పశుసంవర్ధక సహాయకులు, ఏఎన్ఎం క్షేత్రస్థాయికి వెళ్లినట్లు తెలుస్తోంది. మిగిలిన ఇంజనీరింగ్ సహాయకులు మెడికల్ లీవ్ లో ఉన్నట్లు హాజరు పట్టికలో నమోదయింది. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన ప్రతి పంచాయతీ కార్యదర్శి ఎన్నడూ సక్రమంగా సేవలందించిన పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. సిబ్బంది పట్ల సంబంధిత మండల స్థాయి అధికారుల కనీస పర్యవేక్షణ కరువైందని, వారి హాజరు, విధుల పట్ల కట్టడికి కనీస చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అందించే పౌర సేవలు ప్రజలకు సకాలంలో అందే విధంగా తమ వంతు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన గుమ్మనూరు నారాయణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ ను ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గురువారం పరిశీలించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన సోదరుడు గుమ్మనూరు నారాయణ కూరగాయల మార్కెట్ లో పర్యటించి కూరగాయలు విక్రయదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా వర్షం కురిసినప్పుడు మార్కెట్ ఆంతా బురద మారి నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారానికి గదులు ఎర్పాటు చేయాలని పలువురు తెలిపారు. మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి సమస్యలను పరిష్కారిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, టిడిపి నాయకులు చికెన్ శీనా, ప్రతాప్ రమేష్, రాజా లక్ష్మణ్‌తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపుపై హర్షం



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బీసీసీ రోడ్డుకు ఇరువైపులా గల ఆక్రమణల తొలగింపుపై ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పెన్నానది ఒడ్డున నుంచి కొండాపురం రోడ్డు సర్కిల్ వరకూ బీసీసీ రోడ్డుకు ఇరువైపులా గల ఆక్రమణలను తొలగిస్తామని ఈఓ గోపాల్ తెలిపారు. ఆక్రమణల తొలగింపుతో రోడ్డుపై వాహనదారులకు, పాదాచారులకు కొంత వరకూ సమస్య లను పరిష్కరించినట్లవుతుందని ఆయన భావించారు. ఆక్రమణలు తొలగించడం పై ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## వరి పంట వర్షార్పణం
### – నేలకొరిగిన పంట.. రైతులకు తీరని నష్టం



**పామిడి, మేజర్ న్యూస్:** అకాల వర్షం రైతులకు తీరని నష్టాలనే మిగిల్చింది. బుధవారం రాత్రి కురిసిన వర్షా నికి పామిడి పట్టణంలోని వరిపైర్లు నేలకొరిగాయి. దీంతో వరిపంటను సాగు చేసున్న రైతులకు తీరని శోకం మిగిలిం ది. కోత దశలో ఉన్న వరిపైర్లు అకాల వర్షంకు నేలకు ఒరిగిపోవడంతో ఆయా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎద్దులపల్లి రోడ్డులోని కౌలు రైతు మల్లికార్జున ఐదు ఎకరాలలో సాగుచేస్తున్న వరిపైరు పూరిగా నేలకొరిగింది. ఎంతో ఆశతో సాగుచేసిన పంట నేలకొరగడంపై ఆ రైతు కన్నీరు మున్నీరయ్యాడు. ఈ అకాల వర్షం వల్ల తనకు సుమారు రూ. 1లక్ష నష్టం వాటి ల్లిందని వాపోయాడు. ప్రభుత్వం అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవా లని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఆపార్‌తో
# వచ్చిన ఆధార్ కష్టాలు




▸▸ మొదటి పేజీ తరువాయి

విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని యుడైస్ ప్లస్ (డిస్టిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్) పెన్ ను కేటాయించారు యు డైస్ ప్లస్ ఆధారంగా ఆపార్ కార్డులు అందించేలా డీఈవోల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.

**ప్రత్యేకత ఇదీ :** 1.ఈ కార్డు లో భాగంగా విద్యార్థులు సాధించిన విజయాలు మార్కుల వివరాలు మెమోలు ఉపకార వేతనాలు నైపుణ్యాలను సంక్షిప్తంగా నమోదు చేస్తారు. 2. ఇది ఒక విద్యార్థి జీవితకాల గుర్తింపు కార్డుగా పరిగణిస్తారు ఆధార్ తో అనుసంధానిస్తారు. 3. ఎప్పుడు అవసరమైనా విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే గొడుగు కిందకి అదికృతంగా లభిస్తాయి . దీనివల్ల కోర్సులో ప్రవేశాలు పొందే సమయంలో పదేపదే ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు. కార్డు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సరిపోతుంది.

శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలంలోని పాఠశాలల్లో 70% విద్యార్థుల యొక్క ఆధార్ కార్డుల తప్పులు తడకగా ఉండడంతో విద్యార్థులు ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ఒక ప్రత్యేక క్యాంపు ని ఏర్పాటు చేసి పిల్లలు ఇబ్బందులు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బుక్కపట్నం మండలం లోనే కాకుండా జిల్లాలోని 32 మండలాల్లోనూ చాలా పాఠశాలలో ఇదే సమస్యతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

### ఆధార్ కార్డు పేరు మార్పు కోసం అల్లాడుతున్నాం



కొత్తగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆధార్ అనుసంధానికి సంబంధించి నా కుమార్తె ఆధార్ లో ఇంటిపేరు లేకపోవడం వల్ల గత రెండు రోజులుగా సెంటర్ల చుట్టూ తిరుగుతున్నా ఎక్కడా పని జరగలేదు

**- కృష్ణారెడ్డి విద్యార్థినీ తండ్రి, బుక్కపట్నం**

### కొత్త పథకంతో పిల్లలతో పోరు పడలేకున్నాం



ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకంలో ఆధార్ తప్పులు ఉండడం ద్వారా పిల్లలు తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఆధార్ సమస్య లేకుండా చూడాలని కోరుతున్నాం

**- మార్కెట్ సురేష్ విద్యార్థిని తండ్రి, బుక్కపట్నం.**

### అన్ని సర్టిఫికెట్లు కరెక్ట్ గా ఉన్నాయి



నా కూతురు యొక్క బర్త్ సర్టిఫికెట్, పాఠశాలలో నమోదు చేసిన రికార్డులను కరెక్ట్ గా ఉన్నాయి కానీ ఆధార్ కార్డు మార్చుకోవాల్సిందే పాఠశాల ఉపాధ్యాయులు చెప్తున్నారు అన్ని సర్టిఫికెట్లు కరెక్ట్ గా ఉన్న ఆధార్ మార్చుకోమనడం ఏమిటో అర్థం కాకుండా ఆధార్ సెంటర్ చుట్టూ తిరిగి అలసిపోతున్నా. **- విద్యార్థిని తల్లి అప్సర**

## నేడు బెలుగుప్పలో
# 21వ అఖిల భారత పశుగణన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం నందు 21వ అఖిలభారత పశుగణన శుక్రవారం నుండి మొదలవుతుంది ఈ కార్యక్రమము 28వతేది వరకు నిర్వహిస్తామని పశు వైద్యులు రమేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాస బెలుగుప్ప పశువైద్యశాల యందు పశు వైద్య సిబ్బంది తో కలిపి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, అనంతరం మాట్లాడుతూ పశుగణన పక్కాగా నిర్వహించాలని, పక్కాగా సమాచారం సేకరించి ఆన్లైన్ అప్లోడ్ చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామానికి మరియు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారాన్ని సేకరించాలని అలాగే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సిబ్బందికి తెలియజేశారు. అదేవిధంగా సిబ్బందికి ఐడి కార్డులు 21వ అఖిల భారత పశుగణన పోస్టర్లు పశుగణన చేసినటువంటి ఇంటికి అంటించవలసిన స్టిక్కర్లు, పశుగణన చేయటానికి, సమాచారం సేకరించి రాయటానికి అవసరమైన పేపర్లు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తం పీల్చే నులి పురుగు 'హిమాంకస్'



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నీ గొర్రెల మందలో బొబ్బరోగం (షీప్ పాక్స్) కనిపిస్తుందా, నీ మందలో పారుడు రోగం(పిపిఆర్) కనిపిస్తూ ఉందా, నీ మంద బలహీనంగా ఉండి సరిగా మేపు తినడం లేదా, వీటన్నిటికీ మూల కారణం వ్యాధి నిరోధక శక్తి తగ్గడమే. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల రక్తం పీల్చడం ద్వారా రక్తహీనత లేదా ఎనీమియా కి గురి కావడం వలన వ్యాధినిరోధక శక్తి తగ్గుతుంది. ఈనిన గొర్రెలు, చిన్న వయసు కలిగిన గొర్రె పిల్లల్లో, వృద్ధాప్యానికి చేరిన గొర్రెలు ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. గొర్రెలు మేకల్లో సర్వసాధారణంగా అబోమిజం అనే పొట్టలో హిమాంకస్ అనేటటువంటి ఒక నులిపురుగు ఉండి రక్తం పీల్చడం ద్వారా గొర్రెలు మేకలలో అనీమియా లేదా రక్తహీనత వలన జీవాలు రోగాల బారిన పడి మరణించేటటువంటి అవకాశం ఎక్కువ. ఈ పురుగును నివారించాలంటే ఐవర్ మెక్టిన్, ఫేన్బెండజోల్, లెవామీసోల్, క్లోజ్ ఆంటెల్, అనే మందులు వాడాలి అని డాక్టర్ రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం గొర్రెలు, మేకల్లో సామూహిక నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా కాలువపల్లి గ్రామంలో 1788 నట్టల నివారణ మందు త్రాగించడం జరిగిందని పశు వైద్య రవితేజ తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ
### రికార్డులను పరిశీలించిన నియోజకవర్గ స్పెషల్ ప్రాజెక్ట్ ఆఫీసర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి, నియోజకవర్గ స్పెషల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి సూచించారు. గురువారం మండల పరిధిలోని రాకెట్ల, పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్పెషల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కేంద్రంలో పలు రికార్డులను, ఓపి రిజిస్టర్, డెలివరీ, ల్యాబ్ గదులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు తెలియజేశారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి గ్రామంలో దోమల ఉధృతి, మలేరియా, డెంగ్యూ, డయేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగ రంగయ్య, సూపర్వైజర్ స్వర్ణలత వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మకు జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యేలు అమిలినేని, కాలవ

**• కుడి, ఎడమ కాలువలకు నీటిని వదిలిన ఎమ్మెల్యేలు అమిలినేని, కాలువ • ముఖ్యమంత్రి దగ్గర నిధులు తీసుకువచ్చి బీటీపీ కాలువ పనులు పూర్తి చేస్తాం - ఎమ్మెల్యేలు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల జీవనాడి బీటీపీ పూర్తి స్థాయిలో నిండి ఉండటంతో ఇప్పటికే అధికారులు రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువన హగరి నదికి వదులుతుండగా నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, రాయదుర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు బీటీపీ క్రస్ట్ గేట్ల వద్ద, కుడి, ఎడమ కాలువల వద్ద గంగ మ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం కుడి కాలువ వద్ద తూము గేటు పైకి లేపి నీటిని బ్రహ్మసముద్రం మండలంలోని కాలువలకు ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, కాలువ శ్రీనివాసులు విడుదల చేయడం జరిగింది. అమిలినేని మాట్లాడుతూ బీటీపీ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటిని వదలడం నా అదృష్టంగా బావిస్తునని అన్నారు కాలువ మాట్లాడు తూ ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు బీటీపీ డ్యామ్ కు 2టిఎంసి ల నీళు వచ్చాయని చాలా సంతోషాదాయకమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకు ఇద్దరం ఎమ్మెల్యేలు కలసి వెళ్లి బీటీపీ కాలువలకు నిధులు తీసుకువచ్చి నిత్యం బీటీపీకి నీళ్లు వచ్చేలా చూస్తామని తెలిపారు.

## పెన్నాలోని ఆక్రమణలను గుర్తించి తొలగించండి : ఆర్డీఓ శ్రీనివాస్



**పామిడి, మేజర్ న్యూస్ :** పెన్నానదిలోని ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని పెన్నానది పరివాహక ప్రాంతాలను తహసీల్దార్ శ్రీధరమూర్తితో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. పెన్నా నదికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను కొలిచి ఎవరెవరు ఎంతెంత ఆక్రమణలో ఉన్నారో నివేదికలు సమర్పించాలన్నారు. అలాగే ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెన్నానది లోని ఆక్రమణలను గుర్తించి నివేదిం చేందుకు తహసీల్దార్ శ్రీధరమూర్తి వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లతో ఆరు బృందాలను ఏర్పాటు చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు.

## డిసెంబర్ 15 నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ పూర్తి కావాలి..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ఖరీఫ్ లో సాగుచేసిన పంటలకు సంబంధించి డిసెంబర్ 15 నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ పూర్తి కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పంటల బీమా పథకానికి రైతుల పేర్ల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సిఎస్సి సెంటరు లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించవచ్చన్నారు. సిసిఆర్సి కార్డుదారులకు లబ్ది చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదన్నారు. ప్రచార కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలలో టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించవచ్చన్నారు. మండలం, గ్రామస్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, ఎల్డిఎం రమణ కుమార్ పాల్గొన్నారు.

# అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు

**వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి : అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**

**విద్యుత్, మున్సిపల్, ఎన్.హెచ్.పి.ఆర్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్, మున్సిపల్, ఎన్.హెచ్.పి.ఆర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంతో పాటు నాలుగు పంచాయతీల పరిధిలో విద్యుత్ సమస్యలు గురించి చర్చించారు. తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటం.. కొన్ని కాలనీల్లో విద్యుత్ తీగలు కింద వరకు ఉండటం వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. అలాగే వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో లోడ్ ఎక్కువగా ఉంటుందని.. అందుకనుగుణంగా ట్రాన్స్ ఫార్మర్లు ఉండాలని సూచించారు. అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్థలం తో పాటు ఇతర అనుమతులు వంటి వాటిపై దృష్టి సాధించాలన్నారు. స్థలం కేటాయింపు ఇతర అంశాల్లో మున్సిపాలిటీ, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న పరిశ్రమలు ఉన్నచోట విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఎలక్ట్రికల్ ఈఈ జె.వి.రమేష్, ఎన్ హెచ్ పి ఆర్ ఏఈ సుజిత, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, టిపిఓ శిరీష, మున్సిపల్ అధికారులు శ్రీనివాసులు, విద్యుత్ అధికారులు శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ గట్టును ఆక్రమిస్తుంటే

# అధికారులు చోద్యం చూస్తున్నారా?





**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆయా ప్రాంతాలలో ఉన్న కాలువలను స్థానిక బడా నాయకులు ఆక్రమించుకొని ఇష్టానుసారంగా నిర్మాణాలు చేస్తుంటే రోజు తమ విధులకు హాజర య్యే తహశీల్దార్ పోలీసు యంత్రాంగం మండల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారా? అంటూ మండిపడ్డారు. ప్రస్తుతం హైదరాబాదులో జరుగుతున్న హైడ్రాకు సంబంధించి ప్రభుత్వం ప్రజల ఆస్తులతో చెలగాటమాడుతున్నారని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేయడం ద్వారా ఆయా ప్రాంతాలలో అనేక ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు నేడు చూస్తున్నాం అన్నారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా వాటికి సంబంధించి నిందితులుగా ప్రజా ప్రతినిధులను చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. ఇందులో భాగంగానే బుక్కరాయసముద్రంలో ఉన్న కాలువ గట్టు పూర్తిగా ఆక్రమణకు గురైంది. కనీసం కాలువ గట్టు ప్రాంతాలలో వరద నీరు పోయే పరిస్థితి కూడా లేదు, చెరువుల నుంచి నీటిని తెచ్చుకునే పరిస్థితి పూర్తిగా కనుమరుగైపోతుంది. అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వం కారణంగా వారు ఇష్టానుసారంగా ఆక్రమణలు చేస్తుంటే అధికార యంత్రాంగం ఏమి చేస్తున్నా రంటూ ప్రశ్నించారు. ప్రజల సౌకర్యార్థం కఠిన నిర్ణయాలను తీసుకోక తప్పదన్నారు. తమపై ఆరోపణలు చేసే సమయంలో నేనే రాజు నేనే మంత్రి అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో టైటిల్ పెట్టి ప్రజలలో లేని అభద్రతను కల్పించడం పత్రికలకు పరిపాటిగా మారింది. బుక్కరాయసముద్రం సమీపంలో ఇలా కాలువ గట్టును ఆక్రమించుకుంటే వాటికి సంబంధించి ఆయా పత్రికలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. కేవలం నిందలు వేయడం వాటికి సంబంధించిన ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనిని పూర్తిగా నిర్మూలించేందుకు తాను కంకణం కట్టుకున్నట్టు తెలిపారు. ఆయా ప్రాంతాలలో నీటి కోసం పోరాడుతుంటే ప్రస్తుత మంత్రి తమకు నిధుల కొరత ఉందని నిధులు అందించిన వెంటనే ఆయా పనులకు సంబంధించి పనులను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న నేతలు కనీసం కాలువగట్లలో ఒక మొక్కనైనా తీశారా..? నేడు మాత్రం నీరు కావాలని కంటి ముందు నీరు కనిపించాలని కోరుకుంటారు. ఆయా కాలువ గట్లలో ఏర్పడిన అనేక పిచ్చి మొక్కలు కాలువకు అడ్డంగా మారినా చెత్తాచెదారంకు సంబంధించి తొలగింపు పనులు ఎవరు చేస్తారని ప్రశ్నించారు. ఆక్రమణలను ఎవరు తొలగిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతన్నలు మృతి చెందడం దురదృష్టకరం..

## – ఆలూరు సాంబశివారెడ్డి, బొమ్మన శ్రీరామిరెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతన్నలు మృతి చెందడం దురదృష్టకరమని అనంతపురం వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శింగనమల మండలం సోదనపల్లి గ్రామానికి చెందిన అట్టె రమణ(50), పేట నాగేశ్వర్ రెడ్డి (53) బైక్ పై వెళ్తున్న సమయంలో పోతురాజుకాలువ వద్ద ఇసుక టిప్పర్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలుసుకున్న అనంతపురం వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి అనంతపురం నగరంలోని సర్వజన ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృత దేహాలను పరిశీలించారు. ప్రమాదం జరిగిన సంఘటన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,( పాల్గొన్నారు.

# టపాసుల విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం స్థల పరిశీలన



నల్లమాడ, మేజర్ న్యూస్ : దీపావళి పండుగను పురస్కరించుకుని గురువారం టపాసుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి తహసీల్దార్ రంగనాయకులు సీఐ నరేందర్ రెడ్డి, ఎస్సై దాదాపీరా, సిబ్బంది తో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. రెండు, మూడు రోజుల్లో టపాసులు విక్రయించడానికి ఉన్నతాధికా రుల నుండి అనుమతులు మంజూరు అయిన వెంటనే షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. టపాసుల విక్రయ కేంద్రాలకు లైసెన్సులు మంజూరు కోసం జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు వారు తెలిపారు.

# విద్యార్థులకు అమరవీరులగాథలపై వ్యాసరచన వక్తృత్వ పోటీలు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించారు. సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రణలో యువత యొక్క పాత్ర అనే అంశాలపై వ్యాచారచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో, పిల్లలకు పోలీస్ శాఖ పట్ల అవగాహన కల్పించే విధంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు యొక్క త్యాగాలను విద్యార్థులకు వివరించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్‌కు

# ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన పుట్లూరు హెడ్ కానిస్టేబుల్ నరసింహమూర్తి మృతదేహానికి ఈరోజు స్వగ్రామమైన కంబదూరులో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అనంతపురంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న చనిపోయాడు. ఈ మృతదేహాన్ని కంబదూరుకు తరలించి అక్కడి శ్మశానవాటికలో ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ నరసింహమూర్తి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అంత్యక్రియలు కార్యక్రమంలో పుట్లూరు హేమాద్రి, ఏఎస్సై రాజశేఖర్ , కంబదూరు ఏఎస్సై ఓబుళపతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , లక్ష్మినారాయణ, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, బ్యాచిమేట్లు, పుట్లురు కంబదూరు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## – అధికారులకు అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం ఆదేశం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గురువారం నగరపాలక లోని మేయర్ చాంబర్లో ఉపమేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి లతో కలిసి ఇంజనీరింగ్ విభాగంతో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు ఉండడంతో అప్పట్లో ఎన్నికల విధుల వల్ల కొన్ని పనులు జరగడం లేదని ఎన్నికలు అయిపోయిన తర్వాత కూడా అధికారులు ఇంజనీరింగ్ అధికారుల బదిలీల వల్ల నగరంలో అభివృద్ధి పనులు ఆగిపోయాయన్నారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో బదిలీలు అయిపోవడంతో అన్ని విభాగాల్లో అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఉన్నారన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఎవరెవరు ఏ ఏ పనులు నిర్వహించాలో అనుభవంతో పాటు వారికి ఉన్న నైపుణ్యాలకు అనుగుణంగా పనులు విభజన చేసుకోవాలన్నారు. తక్షణమే పనుల విభజన చేపడితేనే ఆయా ప్రాంతాల్లో పనులు ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కమిషనర్,ఎస్సీఈ కు ఆదేశించారు. వర్షాల వల్ల నగరంలో రోడ్లు అన్నీ గుంతలు పడ్డాయని ఇప్పటికే టెండర్లు పిలిచినా ఎవరు రాకపోవడంతో రెండోసారి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్, స్పెషల్ గ్రాం టు, ఎన్క్యాప్ నిధులకు సంబంధించి పనులు ఆగిపోయాయని వేగంగా పనులు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల నీరు రంగు మారే అవకాశం ఉంటుందని ఫిల్టర్ ప్లాంట్లో క్లోరినేషన్ ప్రక్రియ



తగువిధంగా ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో చాలా ప్రాంతాల్లో లైట్లు వెలగడం లేదని మెటీరియల్ లేకపోవడంతో రిపేర్లు చేయకుండా ఉండడంతో లైట్లు వెలగడం లేదని గతంలో వేసిన కాంట్రాక్టర్ పనిచేయడానికి ముందుకు రాకుండా ఉండడంతో ఆ పనిని రద్దుచేసి మళ్ళీ కొత్తగా వెంటనే టెండర్లు పిలవాలన్నారు. నగరంలో చాలా ప్రాంతాల్లో పెద్దపెద్ద షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తుంటే నగరపాలకకు వి ఎల్ టి కట్టకుండా ఉండడంతో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎందుకు వీఎల్టి వేయడం లేదని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ లో ఉన్నటువంటి ప్రష్ వేస్ట్ తొలగించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు,అడిషనల్ కమీషనర్ రామలింగేశ్వర, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ ఈ భాస్కరరావు ఈఈలు రాధాకృష్ణ, షాకీర్ హుస్సేన్, డిఇ లు సుభాష్ చంద్రబోస్, దాక్షాయిని, రాజేష్, నరసింహమూర్తి, కార్పొరేటర్లు అబూ సలేహా, కమల్ భూషణ్, వెంకటరమణ, ఏఈలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయల చెరువు గ్రామం లయన్స్ క్లబ్ కార్యాలయ ప్రాంగణం నందు గురువారం శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో రాయలచెరువు లయన్స్, లియో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి నెల లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, ఎంతోమంది నిరుపేదలు ఈ శిబిరం ద్వారా కంటి ఆపరేషన్లు చేయించుకుని వారి వారి పనులు చేసుకుంటూ ఒకరిపై ఆధారపడకుండా జీవిస్తున్నట్లు, ఇంతటి గొప్ప సేవలు లయన్స్ క్లబ్ ద్వారా సాధ్యమైందని వారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ రవి ప్రసాద్, సత్యనారాయణ, జోన్ చైర్మన్ రవికుమార్ రెడ్డి, ఇస్మాయిల్, అల్లా బకాష్, మురళీకృష్ణ, శేషానంద రెడ్డి, సెక్రటరీ వికాస్ స్కూల్ రామకృష్ణ మరియు శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో సర్టిఫికెట్లు హర్షనీయం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ లోని కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర సేవలు కూడా ప్రజలకు అందించేందుకు మోటో ఇండియాతో ఒప్పందం చేసుకోవడం హర్షణీయమని టిడిపి మండల యువ నాయకుడు మల్లి నాయుడు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. గత ప్రభుత్వంలో ధ్రువీకరణ పత్రాలు ఇతర సేవలు పొందా లంటే కష్టతరంగా మారి దళారుల రాజ్యంగా ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ ద్వారానే ధ్రువీకరణ పత్రాలు. పొందవచ్చునని. నిరుద్యోగులకు విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# పెద్ద పేటలో పర్యటించిన అధికారులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి పెద్దపేట గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, పైప్ లైన్ లీకేజీ తదితర సమస్యలు ఉండడంతో గురువారం అధికారులు పరిశీలించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి కాలనీ యందు గత ఆరు నెలలుగా పైప్ లైన్ లీకేజీ సమస్యను పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో పైప్ లైన్ నుండి నీరు వృధాగా పోతుండడంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. గురువారం ఎంపీడీవో వీర్రాజు తన సిబ్బందితో పరిశీలించి రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పీర్ల చావిడి వద్ద రోడ్డుపై మురికి నీరు ప్రవహించు చుండగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీ వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై వర్షం వచ్చినప్పుడు నీళ్లు నిల్వ ఉండడంతో పరిష్కారంగా డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఎండిఓ వీర రాజు, ఈఓ ఆర్ డి శశికళ, సచివాలయం టెక్నికల్ అసిస్టెంట్ ఫెమినా పాల్గొన్నారు.

# ప్రతి కూలీ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

## – ఎంపీడీవో పోలప్ప

**కదిరి, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లోని జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్క కూలికి ఉపాధి పనులు కల్పిస్తామని కూలీలు పనుల్లో పాల్గొనాలని ఎంపీడీవో పోలప్ప సూచించారు. గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి రూరల్ మండలంలోని కుంట్లపల్లి గ్రామ పంచాయతీ లోని కుంట్లపల్లి దళిత వాడికి 20 లక్షలతో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్ నిర్మాణ పనులు మంజూరైనట్లు తెలిపారు. అలాగే సిసి రోడ్డు భాగంగా గుట్టలను హిటాచి వాహనం ద్వారా తొలగింప చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పిఆర్ జేఈ గుప్త, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# ఉద్యోగులు బాధ్యతతో సేవలు నిర్వర్తించాలి

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఉద్యోగులు బాధ్యతతో సేవలను నిర్వర్తించాలని, అప్పుడే పురపాలక సంఘ కార్యాలయమునకు మంచి గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ అమినిటి సెక్రెటరీస్, మున్సిపల్ ఇంజనీర్, హౌసింగ్ ఇంజనీర్స్‌తో సమావేశాన్ని నిర్వహించి, కొనసాగుతున్న ప్రస్తుత పనులు మరియు సేవల ప్రావరణాన్ని వారు సమీక్షించారు. సమావేశంలో ముఖ్యాంశాలు లో వారు మాట్లాడుతూ సమస్యల ట్రాకింగ్ : కార్యదర్శులకు విద్యుత్ (స్ట్రీట్ లైట్) నీటి సరఫరా సమస్యల కోసం ఒక రిజిస్టర్ నిర్వహించాలని, పరిష్కరించని సమస్యలను సంబంధిత ఇంజనీర్స్‌కి అందించాలనీ వారు ఆదేశించారు. హౌసింగ్ వర్క్స్ లక్ష్యాలు: హౌసింగ్ డిపార్ట్మెంట్ చే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రస్తుత హౌసింగ్ వర్క్స్ స్థితిని సమీక్షించ డం జరిగిందన్నారు. పనితీరు సమీక్ష: తక్కువ పనితీరు చూపిస్తున్న కార్యదర్శుల గురించి ప్రత్యేక సమీక్షలు నిర్వహించబడ్డాయని, మెరుగుదలకు కఠినమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది అన్నారు. నీటి నాణ్యత పరిశీలన: వినియోగదారుల ఫీడ్‌బ్యాక్‌తో పాటు నీటి నాణ్యత పరీక్ష ఫలితాలను నమోదు చేయడానికి ఒక రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఇంటర్నెట్ కనెక్షన్లు: వార్డ్ సచివలయాలలోని ఉన్నటువంటి ఇంటర్నెట్ సమస్యలను పరిష్కరించడానికి ఇంజనీర్స్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని ఏ వార్డు సమస్యలు కూడా రాకుండా తగిన జాగ్రత్తలను తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల వసూలుపై చర్యలు గైకొనండి

**- జేపసీ విద్యార్థి సంఘాలు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ సరి అయిన నియమ నిబంధనలు పాటించకుండా విద్యాసంస్థలు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై చర్యలు గైకొనాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఏవో అంపయ్య కు వినతి పత్రాన్ని జేఏసీ విద్యార్థి సంఘాలు అందజేశారు. అనంతరం జేఏసీ నాయకులు మంజుల నరేంద్ర, అమర్నాథ్ రెడ్డి, పోతులయ్య, నిరంజన్, బాలాజీ నాయక్, పవన్ కుమార్ రెడ్డి, శివ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు, ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్మవరం పట్టణంలో దాదాపుగా 35 నుంచి 40 వరకు ప్రైవేట్ విద్యా సంస్థలు నడుపుతున్నారు అని, పాఠశాలల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేకుండా అదేవిధంగా ఫైర్ శానిటేషన్ ఎలాంటి నియమ నిబంధన లేకుండా ఇష్టానుసారంగా పాఠశాలలు నడుపుతుండడం దారుణమన్నారు. ఈ ఫీజుల విషయంపై అరికట్టాలని దాదాపుగా విద్యార్థి సంఘాలుగా ధర్మవరం పట్టణ విద్యాశాఖ అధికారికి ఎన్నో ఏళ్ళుగా వినతి పత్రాలు అందించిన కూడా పట్టించుకోని పాపాన పోలేదు అని మండిపడ్డారు. మేము ఇచ్చినటువంటి వినతి పత్రాలు వాళ్ళ టేబుల్కే పరిమితము అయ్యాయే కానీ, ఏ రోజు కూడా వారిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు అని తెలిపారు. కాబట్టి తక్షణమే తమరు విద్యార్థుల జీవితాలు విద్యను దృష్టిలో ఉంచుకొని ఎవరైతే ధర్మవరం పట్టణంలో ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యం వారు చేస్తున్నటువంటి ఫీజుల దోపిడిని అరికట్టి, పేద ప్రజల తల్లిదండ్రుల విద్యార్థుల ధనాన్ని కాపాడవలసిందిగా వారు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీగా డిమాండ్ చేశామని తెలిపారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని రాజనీతిశాస్త్ర విభాగ అధిపతి డాబి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా.కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులు, అధ్యాపకుల నడుమ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా, కె. ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నానాజాతి సమితి తర్వాత ఏర్పాటు చేసిన ఐరాస ప్రతి ఏడాది 1945 నుండీ అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగ ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతోందని, ప్రపంచం మారే కొద్ది మన ప్రవర్తలలో మార్పు రావాలని, అందరు శాంతి, సామరస్యంగా ఐక్యతగా మెలగాలని యుఎన్ఓ స్థాపించిన తర్వాత నుండి ప్రపంచ దేశాలు చాల దగ్గరయ్యాయని, అలాగే స్వార్థంకూడా ఇవాళ పెరుగుతుందని, దాని ద్వార యుద్ధాలు జరుగుతున్నాయని తెలిపారు. వాటివల్ల భౌతికంగా మానసికంగాను, చాల నష్టం వాటిల్లుతుందని, శాంతి సామరస్యంతో మెలిగితే తప్ప మనిషి మనుగడ కష్టంగా ఉంటుందనీ తెలిపారు. ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కల్గి ఉన్నాయని, "యుఎన్ఓ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గట్టెరస్ యువతను ఉద్దెసించి మీరు ప్రపంచాన్ని మంచి వైపు వ్యవస్థను మార్చగలగే శక్తి మీకు మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు నిరాశచెందక ముందుండి మార్పుకు కృషిచేయాలని కోరారని తెలిపారు. ఈ సంవత్సరం, చర్చ యొక్క థీమ్ 'ఎవరినీ వదిలిపెట్టవద్దు'అభివృద్ధి కోసం కలిసి పనిచేయడం శాంతి, స్థిరమైన అభివృద్ధి, మానవ అభివృద్ధి కలదన్నారు. ఈ కార్యక్రమంలో డా త్రివేణి, డా ఎస్. చిట్టెమ్మ, డా ఎస్. షమీవుల్లా, ఎ. కిరణ్ కుమార్, ఎస్. పావని, హైమవతి, యం. పుష్పావతి, సరస్వతి, బి. ఆనంద్, మీనా, తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన అండర్ 17 హా కీ పోటీలలో రూపా రాజా పిసి ఎంఆర్ పాఠశాల విద్యార్థి గ్రంధే వెంకట అభిషిక్త్ (పదవ తరగతి) ప్రతిభ కనబరిచి, నెల్లూరులో నవంబర్ 3 నుంచి జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అనంతపురం జట్టు తరపున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ హాకీ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం కేసులో నిందితుడికి జైలు శిక్ష

**రొద్దం, మేజర్ న్యూస్ :** కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు గురువారం రొద్దం ఎస్సై నరేంద్ర తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ 2020 సంవత్సరం జూన్ నెలలో పెనుగొండ మండలం మాటూరు గ్రామానికి చెందిన చిన్న అంజినప్ప అప్పట్లో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన అతనిపై అప్పుటి రొద్దం ఎస్సై వి నారాయణ కేసు నమోదు చేశారు. ఈ మేరకు పెనుగొండ కోర్టు జడ్జి ఎం బుజ్జప్ప నిందితుడికి రూ.2లక్షల జరిమానా మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వివరించారు.

# లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళం

**-ఎంపీపీ వెంకటరత్నమ్మ, వైసిపి మండల కన్వీనర్**



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న 'లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్' నిర్మాణానికి కావలసిన విరాళం కోరగా, వెంటనే స్పందించిన వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నారాయణస్వామి ఎంపీపీ వెంకటరత్నమ్మ మొదటి విడతగా 50వేల 16రూపాయలను ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షుల చేతికి అందజేశారు. నిర్మాణం పూర్తి అయ్యే లోపు మరింత సహాయ సహకారాలు అంది స్తామన్నారు తెలియజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటుంది

**- టిడిపి నాయకులు వెల్లడి**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణులకు వివిధ దేవాలయాల కమిటీలలో చోటు ఇవ్వాలని ఉమ్మడి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ఎప్పటికీ ఉమ్మడి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, దుర్గా నవీన్, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం కన్వీనర్ నాగరాజు, నాయి బ్రాహ్మణ సంక్షోమ సంఘం గౌరవ అధ్యక్షులు, నరసింహారెడ్డి, అధ్యక్షులు మంజునాథ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర, ఉపాధ్యక్షులు పొగిడేటి నాగేష్, ముదిరెడ్డిపల్లి నరేష్, క్యాషియర్ రఘు జాయింట్ కేసిఆర్ మంజునాథ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి, ప్రచార కార్యకర్త నవీన్ మరియు నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గలిబి పల్లిలో ఎన్టీఆర్ వైద్య సేవలు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి పరిధిలోని గలిబి పల్లిలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించారు. గురువారం ఉదయం స్థానిక టిడిపి నాయకుడు శివశంకర ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు పెద్ద ఎత్తున వైద్య సేవలు అందించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో పేద ప్రజల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా అందరూ ప్రశాంతంగా జీవించాలని ముఖ్య ఉద్దేశంతో సొంత ఖర్చులతో ఈ రథాన్ని గ్రామ గ్రామానికి పంపడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజన్న, దావూద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పొలాలకు వెళ్లే రహదారిని మూసి వేయొద్దంటూ తహశీల్దార్‌కు వినతి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి గ్రామస్తులు గురువారం తహసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పల్లి గ్రామ పంచాయతీ సంజీవుపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామస్తులకు రైల్వే బ్రిడ్జి కింద గత 500 సంవత్స రాల నుండి దాదాపు 1500 ఎకరాలకు రస్తా కలదు. ప్రస్తుతం రైల్వే అధికారులు రాస్తాను మూసివేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. పూర్వీకుల కాలం నుండి వ్యవసాయమే జీవనాధా రంగా మనుగుడ సాగిస్తున్నామని, పొలాలకు వెళ్లే రస్తాను మూసివేసే నిర్ణయం పట్ల అధికారులు ఒకసారి పరిశీలించి న్యాయ నిర్ణయాన్ని మార్చుకోవాలని తహసిల్దార్కు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో సంజీవ్ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంపచెట్ల తొలగింపు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలోని మరువ కొమ్మ వద్ద నుండి గోవిందరాయనపేట గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగిస్తున్నట్లు ఎంపీడీఓ నిర్మలా కుమారి,గ్రామ సర్పంచ్ నాగ మునెమ్మ తెలియజేశారు.జెసిబితో కంపచెట్లను తొలగిస్తున్నట్లు వారు తెలియజేశారు. వర్షాలకు విపరీతంగా పెరిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లు తొలగిస్తుండడంతో మండల వాసులు ,ప్రయాణికులుశింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబర్ నేరాల నివారణలో యువత పాత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అమరవీరుల పోలీసుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పోలీసులు విద్యాసంస్థల్లో, వ్యాస రచన పోటీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. హీరేహాళ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, వ్యాసరచన పోటీలు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం, భద్రతలు కోసం అందిస్తున్న సేవలు ,పోలీసుల త్యాగాలను వివరించారు. రాత్రిం బవులు తేడా లేకుండా అహర్నిశలు సంఘ విద్రోహ శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణా లు త్యాగం చేస్తుండడం జరుగుతోందన్నారు. పోలీసులు చేస్తున్న సేవలు దైనందిన విధులు త్యాగాలు గుర్తు చేసుకోవడం అని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కృష్ణారెడ్డి, గంగన్న, మల్లీ, నగేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎం.మౌనిక

**పరిగి మేజర్ న్యూస్ :**మండలంలోని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ముదిరెడ్డిపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 పోటీలలో బాల బాలికలు ఎం మౌనిక జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి ఫిజికల్ డైరెక్టర్ మహేష్ దీపక్ గురువారం తెలిపారు. నవంబర్ 4 నుంచి ఉత్తరప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థిని ఎం మౌనికను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.



# ఇళ్ల స్థలాల కోసం రైతులను నడిరోడ్డుకు లాగారు..

## – నష్టపోయిన రైతులను ఆదుకోండి.. – సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ధర్మవరం రూరల్ మండల పరిధిలో గృహ నిర్మాణాల కోసం సేకరించిన వ్యవసాయ భూములకు పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త పరిటాల శ్రీరామ్ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు విన్నవించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసిన పరిటాల శ్రీరామ్ పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం వ్యవసాయ పొలాలను రైతుల నుంచి లాక్కొని వారికి పరిహారం ఇవ్వకుండా వేధించిందని, తుంపర్తికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు చెందిన 90 మంది రైతులు నుంచి 2017 లో గృహ నిర్మాణాల కోసం 210 భూమిని సేకరించాలన్నారు. ఇక్కడ ఎకరా పొలం దాదాపు రెండు కోట్లు ఉండగా ఎకరాకు ఐదు లక్షలు చెల్లిస్తామని చెప్పి కొంతమందికి మాత్రమే పరిహారం ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వకుండా బాధిత రైతులపై పోలీస్ కేసులు బనాయించారన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాటలు నమ్మి రైతులు తీవ్రంగా మోసపోయారని, ఈ విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా వారి సమస్యను పట్టించుకోలేదన్నారు. ఈ అన్యాయం పై సంబంధిత రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా



రైతులకు న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులు కార్యాలయాలు చుట్టి తిరిగిన వారికి న్యాయం జరగలేదని, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి సమస్య తీసుకెళ్లగా ఆయన స్పందించి మీకు లేఖను పంపారన్నారు. ఈ అంశంపై పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో చేతికి వచ్చిన పంటలను రైతులు కోల్పోయారని, రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కు పరిటాల శ్రీరామ్ విన్నవించారు.

# చిన్నారుల అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాం

**– క్రెడిట్ ఆక్స్ గ్రామీణ లిమిటెడ్ డివిజన్ మేనేజర్ జగదీష్**

**తనకల్లు, మేజర్ న్యూస్ :** చిన్నారుల అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లవే ళలా ఉంటాయని క్రెడిట్ ఆక్స్ గ్రామీణ లిమిటెడ్ డివిజన్ మేనేజర్ జగదీష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చీకటిమానిపల్లిలో గురువారం సోషల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు ఆర్థిక లావాదేవీల గురించి వివరించారు. అనంతరం అంగ న్వాడి కేంద్రంలో 30 మంది చిన్నారుల కోసం బేబీ చైర్స్ తోపాటు, నాలుగు కుర్చీలు, రెండు మ్యాట్లు అందించారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించి ఉపయో గపడే వస్తువులు అందించిన క్రెడిట్ ఆక్స్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ కు సిడిపిఓ గంగ రత్నమ్మ, సూపర్వైజర్ లక్ష్మీదేవి వారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఉన్నటువంటి పేద ప్రజల ఆర్థిక స్థితి గతుల గురించి అడిగి తెలుసుకుని అంగ న్వాడి కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నల్లచె రువు ప్రాజెక్టు పరిధి లోని మరికొన్ని అంగ న్వాడి కేంద్రాలకు మీ సహాయ సహకారాలు



అందించాలని సంస్థ డివిజన్ మేనేజర్ ని సూపర్వైజర్ లక్ష్మీదేవి కోరగా అందులో ఆయన సానుకూ లంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఆదినారాయణ, బ్రాంచ్ మేనేజర్ పవన్ కళ్యాణ్, బ్రాంచ్ సిబ్బంది భరత్ కుమార్, నవీన్, అంగన్వాడి కార్యకర్తలు రెడ్డమ్మ, దిల్షాద్,అలివేలు, కవిత, నాగవేణి, గర్భవతులు బాలిం తలు, చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థల పరిశీలన చేసిన ఆర్డిఓ..

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామస్వామి తండా వాసులు రహదారి విస్తరణలో కోల్పో యిన స్మశాన వాటికకు ప్రత్యామ్నాయ స్థల ఎంపిక నిమిత్తం గురువారం ఆర్డీవో మహేష్ సిబ్బందితో కలిసి రామస్వామి తండా సమీపంలో స్థల పరిశీలన చేశారు. ముదిగుబ్బ పుట్టపర్తి మధ్య నూతనంగా చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణం కారణంగా స్మశాన వాటికను తొలగిం చడం జరిగిందని తద్వారా పలు ఇబ్బందులు పడు తున్నట్లు గ్రామస్తులు ఎంపీపీ ఆదినారా యణ దృష్టికి గతంలో తేవడం జరిగింది. వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్, ఆర్డీవో దృష్టికి తేవడంతో గురువారం ఆర్డిఓ మహేష్, ముదిగుబ్బ మండల డిటి నారాయణ స్వామి సిబ్బందితో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, ఆర్ డి ఓ మహేష్ దృష్టికి తెచ్చి సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రామస్వామి తండా వాసులకు అణువుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తామని ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామస్వామి తండా సర్పంచ్ మినీ భాయ్, పొడ రాళ్లపల్లి సర్పంచ్ నాగభూషణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా అనఘాష్టమి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనఘా దత్త పాదుకా క్షేత్రంలో గురువారం అనఘాష్టమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనఘాదేవి, దత్తాత్రేయలకు అభిషేకాలు చేశారు. విశేష పూజలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతినెల బహుళ అష్టమి రోజున వ్రతం చేస్తున్నట్లు అర్చకులు అమరేంద్రస్వామి తెలిపారు.

# గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించండి : సిపిఐ



నల్లమాడ, మేజర్ న్యూస్ : తాగేందుకు నీళ్లు లేక పోయినా గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం షాపు లను ఏర్పాటు చేస్తుండడం బాధాకరమని, ఈ అక్రమ మద్యం షాపులు నియంత్రించాలని కోరుతూ గురువారం నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ నూతన మద్యం షాపులు ఏర్పాటు అయిన తర్వాత గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తున్నారు. అనధికారిక బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో పట్టణ ప్రాంతాలతో సమానంగా అనధికారిక మద్యం షాపులను ఏర్పాటు చేస్తుండడం సరియైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో నల్లమాడ మండల కార్యదర్శి వెంకటరమణ, ఓబులదేవరచెరువు మండల కార్యదర్శి చలపతి , సిపిఐ నాయకులు గంగాద్రి పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గ వరద బాధితులను ఆదుకోండి..

- కనగానపల్లి చెరువు మరమ్మతులకు రూ.50 లక్షలు నిధులు ఇవ్వండి...
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- కనగానపల్లి చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఇతర అధికారులు.



**రామగిరి మేజర్ న్యూస్ :** అనుకోకుండా వచ్చిన వరదలతో రాప్తాడు నియోజకవర్గంలో పంటలకు అపార నష్టం వాటిల్లిందని, అలాగే చాలామందికి ఇళ్లు కోల్పోయారని.. వారందరినీ ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండల కేంద్రంలో తెగిపోయిన (బ్రీచ్) సాగునీటి చెరువును, చెరువు క్రింద దెబ్బ తిన్న వరి పంటను, పంట పొలాలను, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పరిశీలించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఆర్.డి.ఓ. మహేష్, జలవనరుల శాఖ ఎస్.ఈ.విశ్వనాథ్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తదితర అధికారులతో పంటలను, తెగిపోయిన చెరువును పరిశీలించారు. గ్రామస్తులతో పాటు పంటలు కోల్పోయిన రైతులతో కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడారు. కనగానపల్లి చెరువు మరమ్మతులకు మొత్తం 50 లక్షల రూపాయల వరకు అవుతుందని ఈ నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీ వర్షాలు వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు కోల్పోయారన్నారు. వీటన్నింటికీ పరిహారం వచ్చే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారని.. ఇప్పటికే ఇరిగేషన్ మంత్రి దృష్టికి కూడా సమస్యను తీసుకె ళ్లామని వివరించారు. మరోవైపు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ రెడ్డివారికుంట కెపాసిటీ మొత్తం 21 వేల క్యూసెక్కులు అని అయితే ఒక్కసారిగా 30వేల క్యూసెక్కుల నీరు రావడంతో తెగిపోయినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా కేవలం ఐదు గంటల్లోనే 1900 మిల్లీమీటర్ల వర్షం కురవడం వల్ల చాలా నష్టం జరిగిందన్నారు. ముఖ్యంగా కనగానపల్లి మండలంలో 188 మిల్లీమీటర్ల వర్షం కురిసిం దని..అందుకే చెరువు తెగినట్లు వివరించారు. ఇరిగే షన్ శాఖ అధికారులకు తగిన ఆదేశాలిచ్చామని.. శాశ్వత ప్రాతిపదికన చెరువుకు పరమతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

# కేంద్ర ప్రభుత్వ బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురము మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన( పీఎంఎస్‌బీవై) ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన (పీఎంజెబీవై) పథకాలు మారుమూల గ్రామాలలోని ప్రతి ఒక్కరికి సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంకు మేనేజర్, వివిధ బ్యాంక్ కోఆర్డినేటర్స్, డిఆర్డిఏ, పంచాయతీ రాజ్, నాబార్డ్, ఫిషరీస్, పశుసంవర్థక అధికారులతో ప్రత్యేక డి.ఎల్.సి.సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన తేదీ.15.10.2024 నుండి 15.01.2025 వరకు అమలవుతున్న పథకా లను ప్రతి గ్రామపంచాయతీలోని మారుమూల ప్రజలైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి అవసరమన్న గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పంచాయతీ సెక్రటరీలను, వ్యవసాయ శాఖకు సంబంధించిన అగ్రికల్చర్ అసిస్టెంట్‌లను కూడా వినియోగించు కోవాలని ఎల్డిఎంకు కలెక్టర్ సూచించారు. డిఆర్డిఏ ద్వారా స్వయం సహాయక సంఘాల వారిని కూడా ఈ పథకాలలో భాగస్వాములుగా చేసి జిల్లాలో ఎక్కువ మందికి లాభం చేకూరే విధంగా చేయాల న్నారు. ఈ సమావేశ అనంతరం లీడ్ డిస్టిక్ ఆఫీస్ అనంతపురం వారి అధ్వర్యంలో జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలు అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం నరసింహారావు, డి.ఆర్.డి.ఏ పి.డి ఈశ్వరయ్య, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, నాబార్డ్ డీడీఎం అనురాధ, పశుసంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారు లు, బ్యాంక్ కోఆర్డినేటర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,

# భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**– తహశీల్దార్ రామనాథరెడ్డి**



అమడగూరు, మేజర్ న్యూస్ : భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రామ నాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్ పీఎం లు ఉండే రైతులు గ్రామ సభలకు హాజరై భూ సమస్యలను పరిష్కరించుకోవా లని తహసిల్దార్ రామనాథరెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని రామనాథపురం రెవెన్యూ గ్రామంలో రీ సర్వే పూర్తయిన రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో తహసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తు దన్నారు. ఈ గ్రామ సభలు ప్రతి ఒక్క రైతుకు తమ భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ గ్రామ సభలు ఎంతో దోహదపడ తాయన్నారు. మండ లంలో ఈనెల 18 నుంచి నవంబర్ రెండో తేదీ వరకు రి సర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించ కోవాల్సిందిగా ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ ఈశ్వరయ్య, వీఆర్వో పవన్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అనంతపురం డీఈవోగా ప్రసాద్ బాబు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రసాద్ బాబు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న డిఈఓ వరలక్ష్మి బదిలీపై చిత్తూ రు జిల్లాకు వెళ్లారు. అన్నమయ్య జిల్లా విద్యా శాఖ ఏడిగా పనిచేస్తున్న ప్రసాద్ బాబును రాష్ట్ర విద్యాశాఖ పదోన్నతి కల్పిస్తూ అనంత పురం జిల్లా డీఈవోగా బదిలీ చేసింది. అయితే ప్రసాద్ బాబు గతంలో అనంతపురం విద్యాశాఖ సూపరింటెండెంట్, ఏడిగా పని చేసినట్లు తెలిసింది. త్వరలోనే ప్రసాద్ బాబు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

## నేడే చివరి తేదీ..

**– జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డీఎస్సీ 2024 ఉచిత కోచింగ్ కు స్కూల్ అసిస్టెంట్, ఎస్జిటి ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి నేడే ఆఖరి తేదీ అని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన అభ్యర్థులు జ్ఞానభూమి పోర్టల్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలోని పి. హిమ సాగర్ సెల్ నెం. 8309200704 కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# అర్హులందరికీ పనులు కల్పించాలి..

- నాణ్యతలో రాజీపడొద్దు.. క్షేత్రస్థాయి తనిఖీలు పెంచాలి
- క్లస్టర్ సమీక్ష సమావేశంలో డ్వామా పిడి సలీంబాష



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అర్హులైన వారందరికీ పనులు కల్పించాలని డ్వామా పిడి సలీం భాష ఉపాధి హామీ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. గురువారం రాయదుర్గం క్లస్టర్ సమీక్ష సమావేశాన్ని పిడి అధ్యక్షతన నిర్వహించారు. ఏపీడి ఆయిషా, ఆరు మండలాల ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా పిడి సలీం భాష క్లస్టర్ పరిధిలో ఫారం పాం డ్స్, ఇంకుడు గుంతలు, గోకులాల ప్రగతి ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. నిర్దిష్ట గడువులోపు లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. పనులలో ప్రమాణాలను పెంచే విధంగా అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలను ముమ్మరం చేయాలని సూచించారు.

# ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలు, రాజకీయాలు చూడం : ఎమ్మెల్యే

- నియోజకవర్గంలో మరో 7మందికి సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం
- 11,70989 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే
- 4నెలల్లో రూ.35 లక్షలు లబ్ధిదారులకు అందించాం దగ్గుపాటి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ.. ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ ఏడు మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 12 లక్షల రూపాయలు అందించారు. వివిధ ఆరోగ్య కారణాలతో ఆపరేషన్లు చేయించుకుని.. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఈ సాయం అందించారు. లబ్ధిదారులు చెక్కులు తీసుకున్న తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటికి వారు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ విషయంలోనే కాకుండా ప్రజలకు మంచి చేసే ఏ విషయంలోనూ రాజకీయాలు, పార్టీలు చూడటం లేదని తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చాలా సానుకూలంగా ఉన్నారని అన్నారు. వారి వద్దకు ఏ అంశం తీసుకెళ్లినా.. వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఈ నాలుగు నెలల కాలంలోనే 35 లక్షల



రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించినట్లు వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని దగ్గుపాటి వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, దత్తాత్రేయ ఆలయం చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగు యువత నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు చేపల హరి, శిరీసాల రాంబాబు, కడియాల కొండన్న పాల్గొన్నారు.

# వర్షాలతో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

## -నగర పాలక సంస్థ కమిషనర్‌కు సీపీఐ నగర సమితి విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వర్షాలతో నగరంలో గుంతలు పడి ప్రజలు, వాహనాల రాకపోలకు తీవ్ర అంతారాయంగా మారిందని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడు తూ ఇటివల కురిసిన అకస్మిక వర్షాలతో నగరంలో ఎక్కడ చూసిన రోడ్లు దెబ్బతిని గుంతలమయ్యాయని, ప్రజలు, మహిళలు నడవడానికి కూడా, వాహనదారులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్‌కు వివరించారు. ప్రధానంగా నగరంలోని తాడిపత్రిరోడ్డు, తిలక్‌రోడ్డు, కోర్టు రోడ్డు, రాజురోడ్డు, రైల్వే ఫీడర్ రోడ్డు, ప్రభుత్వ ఆస్పత్రి తదితర ప్రాంతల్లో రోడ్లన్ని నరకప్రాయాంగా మారాయని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఏపీఎస్ ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఉన్న సెంట్రల్ పార్కు స్థలం 7 ఎకరాలు దాదాపు రూ.100



కోట్లు విలువ చేసే స్థలం ఉందని, ఇందులో ఒకటిన్నర ఎకరాల స్థలం కబ్జాకు గురౌతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నగర పాలక సంస్థ స్థలాలకు పెన్సింగ్ వేసి,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, నగరంలో నిబంధనలకు విరుద్దంగా బహుల అంతస్థులు, భవనాలు నిర్వహించిన, అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆస్థులను పరిరక్షించాలని సీపీఐ నగర సమితి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు బి.రమణ, కె.అల్లీపీ రా, నగర నాయకులు బి.వరలక్ష్మి, బి.రా మయ్య, ఎస్‌పీ ఖాజా హుసేన్, పి.మున్నా, ఆర్.నాగప్ప, జి.రాజు, ఈ.ప్రసాద్‌గౌడ్, ఈ.జయలక్ష్మి పాల్గొన్నారు.

# నల్లమాడ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల సిబ్బందిపై తిట్ల దండకం

నల్లమాడ, మేజర్ న్యూస్ : పాఠశాల దేవస్థానం కన్నా ఎంతో పవిత్ర స్థానమని.. ఉండి పది మందికి విద్యా బుద్ధులు నేర్పించా ల్సిన చోట పాఠశా లలో పనిచేసే సిబ్బందిపై తిట్లు దండకం అందు కోవడం చర్చనీయాం శంగా మారింది. నల్లమాడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొంత మంది సిబ్బందిపై ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అసభ్య పదజాలంతో దూషించడం జరి గిందని, ఈ సంఘటన బుధవారం జరిగినట్లు సమాచారం. గురు వారం కూడా ఇదే తరహాలో క్లర్క్ ప్రభాకరపై దూషించిం దని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా పదిమందికి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన చోట ఇలా అసభ్య పదజా లం దూషించడం సరియైన పద్ధతి కాదని, పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసి ఉంటే ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేయాలని, ఇలా నోటికి వచ్చినట్లు తిట్ల పురాణం అల వాటు మంచి పద్ధతి అంటూ మండిపడు తున్నారు. ఈ సంఘ టన జరిగిన విషయం పై సంబంధిత ఉపాధ్యాయురాలను వివరణ కోరగా... పాఠ శాలలో పనిచేస్తున్న సిబ్బంది పట్ల తాను అనుచితంగా మాట్లా డలేదని తనపై సిబ్బంది బయట వ్యక్తులకు లేనిపోని అబాండాలు వేస్తున్నారని, విధులు సక్రమంగా నిర్వహిం చాలని ముక్కు సూటిగా పేర్కొనడం తో తనపై కక్ష తోనే ఫిర్యాదులు చేస్తున్నా రని ఆరోపించారు.

# సీఐ శేఖర్‌ని కలిసిన స్టూడెంట్ జేఏసీ నేతలు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శేఖర్ ని ఏపీ స్టూడెంట్ జేఏసీ నేతలు పూల కుండి ఇచ్చి మర్యాదపూరంగా కలిశారు. అనం తరం సీఐ శేఖర్ మాట్లాడుతూ.. అనంతపురము రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్కూల్, కాలేజీ లలో ర్యాగింగ్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై అవగా హన కల్పించాలని విద్యార్థి నేతలకు సూచించారు. కార్యక్రమంలో స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, అభిరామ్,నరేష్, భరత్,గజేంద్ర, పాల్గొన్నారు.





# అమరవీరుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సై..

తనకల్లు, మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా ఉన్నత అధికారుల సూచనల మేరకు గురువారం మండల పరిధిలోని కొర్తికోట గ్రామం, తోడేండ్లగడ్డపల్లి చెందిన ఏఆర్ కాని స్టేబుల్ మల్లికార్జున నాయుడు కుటుం బాన్ని ఎస్సై గోపి పరామర్శించారు. అనంతరం 2023 సంవత్సరములో విధి నిర్వహణలో అమరుడైన మల్లికార్జుననాయుడు సమాధికి ఎస్ఐ నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో కానిస్టేబుల్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో టిడిపి పట్టణ అధ్యక్షుడు మృతి

## - నివాళులర్పించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి



మడకశిర ,మేజర్ న్యూస్ : టిడిపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి తెలిపారు. మనోహర్ గత 15 రోజులుగా గుండెపోటుతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున ఆయన మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పార్థసారథి మనోహర్ అంత్యక్రియల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మనోహర్ భౌతిక కాయానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మనోహర్ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, వారికి ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని రకాలుగా కుటుంబాన్ని ఆదుకుంటుందని వారికి ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ టీడీపీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను వెంటనే పరిష్కరించాలి

## -అనంతపురము రూరల్ డిఎస్పీ, సీఐలకు వినతి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కేసుల్లో బాధితులకు పోలీస్ స్టేషన్‌లో సత్వరం న్యాయం చేయడంలో ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అనంతపురము రూరల్ డిఎస్పీ వెంకటేశ్వర్లను ఎస్సీ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యుడు బీసీఆర్ దాస్ కోరారు. గురువారం ఆయన పలువురితో కలసి డిఎస్పీ వెంకటేశ్వర్లు, అనంతపురము రూరల్ నూతన సీఐ శేఖర్‌లను పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ఆధారంగా వారంలో చివరి రోజు ఎస్ఐ, తహశీల్దార్,దేవదాయ శాఖ అధికారి గ్రామాలల్లో సందర్శించి "దళితులకు భూమి ఉండటం సామాజిక హోదా" కలిగించే విషయంలో ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. రూరల్ మండలంలోని కురుగుంట గ్రామంలో దళితులకు ఇచ్చిన ఇళ్ల స్థళాలను ఆక్రమించిన మాదన్న, అర్జునప్ప, లింగమయ్య, డాక్టర్ శీనాలపై పెట్టిన కేసును రీఓపెన్ చేసి వెంటనే వారిని అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.ఎన్ కుంట సూరి, శేఖర్ ,ఓబుళపతి ,రామంజి, రాము, శివ ,మలరాయుడు, చిరంజీవి, నాగేంద్ర, సుబ్రహ్మణ్యం, సుంకన్న, వినాయక్ నగర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.







# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంధుల ఆదర్శ వివాహం

## - ఒక్కటైన తెలంగాణ తెలుగు అమ్మాయి, అనంత అబ్బాయి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వారిద్దరూ దివ్యంగులు వారిని వేదమంత్రాలతో విచ్చేసిన ఎంతో మంది అతిధులు, అంధుల మధ్య వారిద్దరిని ఒక్కటి చేసింది సాయి ట్రస్ట్. వివరాల్లోకి వెళ్ళితే అనంతపురం జిల్లా, డి హిరేహల్ మండలం, మురడి గ్రామస్తులు లోకేష్ (ఎస్.సి) అంధుడైన యువకునికి తెలంగాణా రాష్ట్రము కొమరం భీం జిల్లా, సిర్పూర్ తాలూకా, అచ్చల్ల గ్రామం కు చెందిన టువంటి రాథోడ్ సునీత (ఎస్.టి) అనే యువతీకి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో Visually challenge Employee association సహకరంతో ఈ దినం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తపోవనం లోని చిన్మయ జగదీశ్వరాలయంలో సంప్రదాయ పద్ధతిలో వివాహం నిర్వహించారు. మొట్ట మొదట సీతా రాములకు పూజలు నిర్వహించి అనంతరం వివాహ తంతు ను దేవరకొండ బాలాజీ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మి నారాయణ , చిన్మయ మిషన్ ఆత్మ విధానంద,అనంతపురం నగర మేయర్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, బిజిపి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎం.పి అంబిక లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బాహ్య సౌదర్యం కన్నా అంతర్ సౌదర్యం ఎంతో ముఖ్యం అని నూతన వధూవరులు ఇద్దరు కులాలు వేరైనప్పటికీ పరస్పర అవగాహనతో ఒక్కటి కావడం అభినందనీయం అని, ఇటువంటి ఆదర్శ వివాహం చేసిన సాయి ట్రస్ట్ అభినందిస్తూ, వధూవరులు ఇద్దరు ఒకరినొక్కరు అర్థం చేసుకొని సుఖ శాంతులతో జీవించాలని ఆయన కోరారు. మేయర్ వసీం మాట్లాడుతూ మతం కన్నా మానవత్వం మిన్న అని ఈనాడు ఎంతో మంది అన్ని అవయవాలు బాగుండి ఉన్నత చదువులు చదువుకొని వారి మధ్య అవగాహనా లేకపోవడంతో విడాకులు తీసుకుం టున్నారని కాని వీరిద్దరూ ఒక్కరి నొక్కారు అర్థం చేసుకొని ఈ ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు మాట్లాడుతూ ఇప్పటివరకు తమ ట్రస్ట్ ద్వార 102 మందికి వివాహాలు జరిపించమని వీరిద్దరి కులాలు అంగవైకల్యము ఇవేవి పట్టించుకోకుండా ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం పురోహితులు దేవరకొండ బాలాజీ శర్మ సంబావన లేకుండా ఉచితంగా ఈ వివాహాన్ని జరిపిస్తూ వదూవరులకు నూతన వస్త్రాలు ఇచ్చి ఆశీర్వచనం అందించారు. పెళ్ళికి కావలసిన మంగల్యాన్ని అనంతపూర్ కి చెందినా జోయ్లుక్కాస్ వారు అందించారు.

ఈ కార్యక్రమంలో సాయి సంస్థ అద్యక్షుడు విజయ సాయి కుమార్, AVOPA జిల్లా అద్యక్షులు జయంతి శ్రీనివాసులు, అపద్బంధు సహాయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు శంకరప్ప, సత్యసాయి లింగమయ్య, గోపాల్, వలి స్వామి ఆశ్రమం జయచంద్ర రెడ్డి, SKU ప్రొఫెసర్ సి.ఎస్. రాయుడు, దేవాలయం సభ్యులు రామంజి, మురళి మరియు సాయి సంస్థ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్, ప్రవీణ్, ( National federation of Blind (NFB) అద్యక్షుడు విజయభాస్కర్, (Visually challenge Employee association) అద్యక్షుడు జలంధర్, వారి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మనోహర్ మృతి టిడిపికి తీరనిలోటు

**- భౌతికయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు.**

**- మనోహర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల**

**మడకశిర , మేజర్ న్యూస్:** పట్టణ అధ్యక్షుడు మనోహర్ మృతి తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తెలిపారు. మనోహర్ గత 15 రోజుల నుండి గుండెపోటుతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆయన తుది శ్వాస విడిచారు .ఈ విషయం తెలుసుకొన్న స్థానిక శాసనసభ్యులు రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల ఆయన నివాసం వద్ద కు చేరుకుని ఆయన భౌతికకయానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుడు మనోహర్ కుటుంబాన్ని వారు పరామర్శిం చారు. కుటుంబ సభ్యలను ఓదారుస్తూ, వారికి ధైర్యం చెబుతూ, కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు వారు భరోసా కల్పించారు.అనంతరం అంత్యక్రియ కార్యక్రమంలో భాగంగా వారు మనోహర్ భౌతిక కాయాన్ని మోస్తూ, ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన అంత్యక్రియ కార్యక్రమం స్వయంగా ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండు మల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండు మల,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా అధ్యక్షులు అంజినప్ప, మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, , పార్థసారథి రెడ్డి, టిడిపి పార్టీ నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య సమస్యలపై సమావేశం



యాడికి, మేజర్ న్యూస్ : 2024-25 సంవత్సరానికి గాను పారిశు ధ్య సమస్యలు, ఎస్‌డబ్ల్యూపిసి పొజిషన్, వాటర్ ట్యాంక్‌ల క్లీనింగ్, వాటర్ ట్యాంక్‌ల క్లోరినేషన్, ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించి గురువారం అందరూ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తచేదారాలను ఎక్కడ పడితే అక్కడ వేయకూండ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని, అలాగే వాటర్ ట్యాంక్‌ల క్లోరినేషన్ చేయాలని, ఇంటి పన్ను వసూళ్లు చేపట్టాలన్నారు.

## సోమిరెడ్డి పల్లెలో రైతుకు వరి పంట నష్టం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా "దానా" తుఫాను ప్రభావం వల్ల, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు నరసింహా రెడ్డి తన పొలంలో సుమారు విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు. ఆరుగాలం పండించి తీరా పంట చేతికి వచ్చే సమయంలో తీవ్రంగా పంట నష్టపోయానని ప్రభుత్వ స్పందించి నష్టపరిహారం అందించి వెంటనే ఆదుకోవాలని రైతు తెలియజేశారు.






## పంటల సస్యరక్షణపై శిక్షణ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం ఏఓ లీనావసుంధర ఆధ్వర్యంలో ఆర్ఎస్కే క్షేత్రస్థాయి సిబ్బందికి పంటల సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. అనంతపురం డిస్ట్రిక్ట్ రీసోర్స్ సెంటర్ డీడీఏ, ఆత్మ పీడీ మద్దిలేటి శిక్షణని చ్చారు. ఈ సందర్భంగా క్రాప్ లైఫ్ సిస్టెమ్ అనే ఆన్లైన్ యాప్ ప్రాముఖ్యతను, ఆ యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. అలాగే రైతులు సాగుచేసే పత్తి, వేరుశనగ, కంది తదితర పంటల సాగులో వచ్చే చీడపీడలు, పురుగుల వల్ల కలిగే నష్టాలు, వాటిని గుర్తించడం, వాటి నివారణ తదితర అంశాలుపై మానిటర్ ద్వారా అవగా హన కల్పిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావ్, డీఆర్సీ ఏఈఓ ప్రసాద్, ఎంపీఈఓలు రామాంజనేయులు, శ్రీకాంత్, చిరంజీవి, ఆదినారా యణ, చందన, వీఏఏలు, వీహెచ్ఎలు, వీఎస్ఏలు తదితరులు. పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శత జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**- సంఘ చాలక్ హిమకర్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఈనెల 27న నిర్వహించే రాష్ట్రీ య స్వయంసేవక్ సంఘ శతజయంతి వేడుకలకు హిందువులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అనంతపురం విభాగ సంఘ హిమకర్, మండల బిజెపి అధ్యక్షులు సోమల ప్రకాష్ కోరారు. గురువారం స్థానిక శివాలయం ఆవరణలో ఆదివారం నిర్వహించనున్న ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకల నిర్వహ ణ, విజయవంతం చేయడం, వాటిని చేయాల్సిన ఏర్పాట్లు గురించి సమావేశంలో చర్చించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పథ సంచలనం తో కార్యక్రమం మొదలై స్థానిక వాసవి కళ్యాణ మండపంలో మూడు గంటల సమయంలో నిర్వహించే బహిరంగ సభతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే ఆర్ఎ స్ఎస్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి మండల వ్యాప్తంగా గల హిందువులు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభాగ ప్రచారక్ లక్ష్మణ్ , కండ సేవ ప్రముఖ ప్రకాష్, ప్రసాద్, ఫణీంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** నవంబర్ 5 న అనంతపురం లో ఎస్సీ వర్గీకరణ విజయో త్సవ ర్యాలీ మహాస భను నిర్వహిస్తున్నట్లు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గూని వాండ్ల నాగేంద్ర తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో విజయోత్సవ ర్యాలీకి సంబంధించి కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఏబిసిడి వర్గీకరణ రథ సారథి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ మాదిగలు తరలిరా వాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో నాయకులు నాగ భూషణం, ఆంజనే యులు, రామకృష్ణ కిష్టప్ప, నరసింహా, విశ్వనాథ్, రామకృష్ణ ఎల్లంరాజు, గంగాద్రి, రామచంద్ర, శివన్న,చక్రి, మధు, నాగరాజు, శ్రీనాథ్, శ్రీరాములు, నరసింహ, రామ్మూర్తి, గంగయ్య, ఆంజనేయులు, రాము, శివయ్య ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ విద్యార్థులకు తక్షణం మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి..

**– ఎస్కెయూ డైరెక్టర్ ఆఫ్ ఇవాల్యుయేషన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కు ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ అసోసియేషన్ వినతి..!**

**అనంతపురము, మేజర్ న్యూస్ :** ఆరవ సెమిస్టర్ లో ఫెయిల్ అయిన న్యాయ విద్యార్థులకు ఏడాది కాలం వృథా కాకుండా తక్షణం మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ అసోసియేషన్ అభ్యర్థించింది. ఈ మేరకు గురువారం అ సంఘం నాయకులు వడ్డే రామకృష్ణ, జిపి అనిల్ కుమార్, త్యాగరాజు తదితర న్యాయ విద్యార్థులు కలసి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఇవాల్యుయేషన్ జివి. రమణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సి. లోకేష్ లను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది మూడు సంవత్సరాల న్యాయవిద్య కోర్సు ఆరు నెలలు ఆలస్యంగా పూర్తయిందని, ఐదవ ఆరో సెమిస్టర్ విద్యార్థులు పరీక్షలు రాయాలంటే మరో సంవత్సరం వేచి ఉండాల్సి ఉందని దీంతో ఏడాది కాలం వృథా అవుతుందని వీరందరికి తక్షణమే మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని



కోరారు. ఆరవ సెమిస్టర్ రివల్యూషన్ ఫలితాలు వెంటనే విడుదల చేసి ఒక సబ్జెక్టుతో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం వెంటనే ఇన్స్టెంట్ ఎగ్జామ్ నిర్వహించాలని అభ్యర్థించారు. ఈ సమస్య గురించి వెంటనే ఎస్కేయూ ఉపకులపతి అనిత, రిజిస్టర్ రమేష్ బాబులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎస్కెయూ డైరెక్టర్ ఆఫ్ ఇవాల్యుయేషన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ లు విద్యార్థులకు భరోసా ఇచ్చారు. అలాగే ఈ సమస్య గురించి యూనివర్సిటీ బోర్డు మీటింగ్లో ఉన్నత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ విద్యార్థులు రఘునాథ్, పోల వీర, ఫణిభూషణ్, హేమంత్ రాజు, రఘు, జయరాజు, గుణశేఖర్, భీమా, చెన్నరెడ్డి, మేకల చంద్రశేఖర్ , త్రిలోక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**– నవంబర్ 27 నుంచి 30 వరకు హలో విద్యార్థి చలో విజయవాడ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 27 నుంచి 30 వరకు మూడు రోజులపాటు విజయవాడ కేంద్రంగా జరిగే ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో సంబంధిత కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల




తో కలిసి జిల్లా అధ్యక్షులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యా ప్రవేటికరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమికొట్టేందుకు స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య అని గుర్తు చేశారు. జాతీయ విద్యా విధానం వలన ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది నీ భర్తీ చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ , ఎస్టీ వసతి గృహాల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందినట్లు విమర్శించారు. వసతి గృహా విద్యార్థుల చార్జీలను తక్షణం పెంచాలనీ ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థుల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని మహాసభల సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నియోజకవర్గ అధ్యక్షులు హారున్ రషీద్, కోశాధికారి రాజు, సమాఖ్య సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలు కారుతున్న వేపచెట్టు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కొ క్కంటివారిపల్లి గ్రామ సమీపంలోని చంద్రాయిని స్వామి ఆలయం సమీపాన ఉన్న వేప చెట్టుకు గురువారం పాలు కారడం జరుగుతోంది. వేప చెట్టు మధ్య భాగంలో పాలు కారుతున్న గ్రామస్తులు చూసి దేవుడి మహిమ అంటూ పేర్కొనడం జరిగింది.

## ప్రాణహాని ఉందని ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట



బుక్కపట్నం మేజర్ న్యూస్: హిందూపురం మండలం ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఒక ప్రేమ జంట జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నామని, ఒకరినొకరు ఇష్టపడి గురువారం ఉదయం పెళ్లి చేసుకున్నామన్నారు. తమ కుటుంబాల నుంచి తమకు ప్రాణహాని ఉందని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కీర్తి, షేక్షావలి అనే ప్రేమికులు మీడియాతో మాట్లాడుతూ మూడేళ్లుగా ఇద్దరం గాఢంగా ప్రేమించుకుంటున్నాం. విషయం తెలిసి మా ఇంట్లో పెద్దలు వేరే వారికి ఇచ్చి ఎక్కడ పెళ్లి చేస్తారో అన్న భయంతో బుధవారం రాత్రి ఇంటి నుంచి వచ్చేసి గురువారం ఉదయం పెళ్లి చేసుకున్నామని తెలిపారు. మా కుటుంబ సభ్యులు మా కోసం గాలిస్తున్నారని వారి నుంచి మాకు ఎటువంటి సమస్య రాకుంటే మా జీవనం మేము సంతోషంగా సాగిస్తామని తెలియజేశారు.

## విద్యుత్‌శాఖ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన విజయకుమార్



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల విద్యుత్ శాఖ నూతన ఏఈగా పి.విజయకుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఏఈగా పనిచేస్తున్న విజయ్ కుమార్ అనంతపురం బదిలీపై వెళ్ళారు.ఆయన స్థానంలో తాడిపత్రి నుండి శింగనమలకు పి.విజయకుమార్ బదిలీపై వచ్చినట్లు తెలియజేశారు.నూతన ఏఈకి విద్యుత్ శాఖ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన ఏఈ విజయకుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలు అందిస్తానని తెలియజేశారు.